ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126
Regd. H. 309
Largest Circulated Telugu Daily Published From The Capital
ఆంధ్రభూమి
ఎడిటర్ : గోరా శాస్త్రి
ఉదయం *

మేలైన వాటిని ఎన్నుకోండి!
ప్రింటెడ్ వాయిల్ మరియు
హేండ్లూమ్ కాటన్ చీరెలు
ఒకసారి వచ్చి చూడండి
బూల్‌చంద్ అండ్ కంపెనీ
అబిడ్స్ రోడ్, హైదరాబాదు, ఫోన్: 36233
(Khan & Sons)

లక్ష్మీ తెలుగు డిక్షనరీ గైడ్
అభిమన్యు వివాహం - ఒకే ... వారాన్ని ... తరతరాల మూలము లోసహా తెలుగు భాషలో గొప్పవ గూపు సంపూర్ణ గైడు తయారైనది ... 18 నెలలు వలసినవారు మరియాదకు తీయండి పోస్టుఖర్చు రెండు పగలము
లభించు చోటులు
కళానవ తి బుక్ డిపో సెంటర్
అంధ్రాబుక్ హౌస్
లంకా విశ్వనాథశాస్త్రి
అంగరదారివీధి, నరసరావుపేట - పిఠాపురం రోడ్డులో - ఎ పి
(ARTEX)

సంపుటి : 13 సంచిక 248 * సికిందరాబాద్ 2—7—1973 సోమవారం * 6 పేజీలు : 14 పైసలు

రాష్ట్రప్రముఖులుకలసికట్టుగాపరిష్కారంరూపొందించాలనిదీక్షిత్‌సలహా

చర్చలపట్ల వివిధ వర్గాల సంతృప్తి: ప్రత్యామ్నాయసూచనపరిశీలనకు ఆంధ్ర వేర్పాటువాదుల సంసిద్ధత

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ జూలై 1

ముల్కీ నిబంధనల సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి ఉత్తమమైన మార్గమేమిటనే విషయంపై రాష్ట్ర నాయకుల ఆలోచనా సరళిని కనుగొనడానికి ప్రయత్నించిన అనంతరం కేంద్ర హోమ్ మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ నేడు రాత్రి ఇక్కడి నుండి ఢిల్లీకి బయల్దేరి వెళ్ళారు

శ్రీదీక్షిత్ నిన్న, నేడు ఉదయ ప్రాంతాలను చెందిన సమైక్యవాద వేర్పాటువాద కాంగ్రెస్ నాయకులతో సమావేశాలు జరిపిన అనంతరం పత్రికావిలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ "కొత్తగా ఏమీ జరుగలేదు" అని చెప్పారు

పరిష్కార సాధనకు దోహదం చేకూర్చాలని ఆయన అందరి సహకారాన్ని అర్థించారు ఎంతమాత్రం కాపం చేయకుండా అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని సాధించడానికి తా మెంతో ఆతృత చెందుతున్నామని ఢిల్లీలోనున్నప్పుడు ఇక్కడా తమను కలిసిన వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు.

ఆమోదయోగ్యమైన పరిష్కారం రూపొందే వరకూ తాను శ్రీ కె సి పంత్ తదితరుల సహాయంతో నిరంతరం పనిచేస్తూనే ఉండగలమని కేంద్ర హోమ్ మంత్రి హామీ ఇచ్చారు

పరిస్థితులు విషమించి తేయిదాటి పోనీయడం జరుగదని కూడా ఆయన అన్నారు

సమస్యను ఫలానా విధంగా పరిష్కరించుకోవాలని చెప్పడంగాని, ఏదైనా సూత్రాన్ని సూచించడంగాని తన ఉద్దేశం కాదని కూడా ఆయన అన్నారు

కలుసుకున్న ప్రతివ్యక్తి కేంద్ర ప్రభుత్వం పూనుకొని ఏదైనా పరిష్కారం చేయడానికిదే అడగు అనే చెప్పారని కొందరు తమ అభిప్రాయాలేమిటో తెలుపుతూ కనుక పరిష్కారానికి తమమీద ఆధారపడవద్దని కూడా చెప్పారని అయితే కేంద్రం ఇచ్చే సలహాను మాత్రం అంగీకరించగలమని మాత్రం హామీ ఇచ్చారని శ్రీ దీక్షిత్ తెలియజేశారు. కొందరు ముఖ్యులు వైఖరి నవలంబించినప్పటికీ తమ అభిప్రాయాన్ని కలిగించారని ఆయన చెప్పారు

"రెడీమేడ్" పరిష్కారంతో తాము ఢిల్లీకి వెళ్ళడంలేదు కాని పరిష్కారానికి బహుశా ఇదివరకటికంటె అనుకూల వాతావరణం మాత్రం ఉండనుకొంటున్నాను అని ఆయన అన్నారు.

పరిష్కారం కనుగొనడానికి ప్రయత్నిస్తూనే శాంతిని నియమితకాలంలో ఇదమిత్థమైన పరిష్కారం రూపొందించే బాధ్యత మాత్రం వచ్చారని ఈనాడున్న అస్థిర పరిస్థితులు తొలగిపోవాలని కేంద్రమంత్రి అన్నారు.

రాష్ట్ర నాయకులతో ఇకే తుది తర్జనా అని ప్రశ్నించగా ఎవరో ఒకరం మళ్ళీ కలుసుకోవలసి ఉంటుందని లేదా కొన్ని వివరణలు కోరవలసి రావచ్చునని శ్రీ దీక్షిత్ చెప్పారు ఇప్పటికి రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసే పక్షం లేదనిమాత్రం ఆయన ఖండితంగా చెప్పారు

ఆంధ్ర ప్రదేశ్‌లోని అన్ని వర్గాల అగ్ర

(మిగతా 2వ పేజీలో)

ఇరాక్ రక్షణ మంత్రి హత్య

కైరో జూలై 1 (రాయిటర్)

ఇరాక్ రక్షణమంత్రి జనరల్ హమ్మద్ షహాబ్‌ను హత్యచేశారు బాగ్దాద్ నుండి ఒక ఈజిప్షియన్ వార్తాసంస్థ నేడిరాత్రి ఈ విషయం తెలియజేసింది.

శంకర్ దయాళ్ శర్మ మాస్కో చేరిక

మాస్కో, జూలై 1 (పి. టి. ఐ)

కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ పదిరోజుల పర్యటన కార్యక్రమంపై ఇక్కడికి వచ్చారు ఆయనకు సోవియట్ పార్లమెంట్ అధ్యక్షుడు శ్రీ కిరిలెంకో స్వాగతమిచ్చారు

కేంద్ర మంత్రులు పార్లమెంటు సభ్యులతో సహా పలువురు కాంగ్రెస్ వాదులు ఆయనకు వీడ్కోలు చెప్పారు

శ్రీశర్మ వెంట ఆయన భార్య ఎ ఐ సి సి పథాన కార్యదర్శి శ్రీ అజిత్ ఇమామ్ "సోషలిస్ట్ ఇండియా" సంపాదకుడు శ్రీ జ్వాలాసింగ్ కూడా వెళ్ళారు.

వాషింగ్టన్‌లో ఇజ్రేల్ దౌత్యోద్యోగి హత్య

వాషింగ్టన్ జూలై 1 (ఎ పి)

వాషింగ్టన్‌లోని ఇజ్రేల్ రాయబార కార్యాలయంలో విమానికదళ సలహాదారు అధికారి కర్నల్ యూసఫ్ అలోన్‌ను నగర శివార్లలోని ఆయన నివాసగృహంవద్ద నేడు ఉదయం ఎవరో కాల్చివేసారని పోలీసుల ప్రకటించారు

కర్నల్ అలోన్, భార్యతోకలసి కారులో తమ ఇంటికి వచ్చారనీ శ్రీమతి అలోన్ ముందు కారుదిగి ఇంటివైపు నడచిపోతుండగా, హఠాత్తుగా రివాల్వర్ పేలుడుశబ్దం వినబడి, వెనుదిరిగి చూడగా తన భర్త గాయాలతో నేలపై పడిఉన్నారని పోలీసులు తెలిపారు

కర్నల్ అలోన్‌కు ఛాతీలో పెక్కు తూటాలు గాయాలు తగిలాయి

ఉస్మానియా మెట్రిక్ పరీక్షల వాయిదా

హైదరాబాద్ జూలై 1

రేపటినుండి జరుగవలసిన ఉస్మానియా యూనివర్సిటీ మెట్రిక్యులేషన్ పరీక్షలను వాయిదావేసినట్టు ఎగ్జామినేషన్స్ కంట్రోలర్ ప్రకటించారు తిరిగి ఈ పరీక్షలను ఎప్పుడు నిర్వహించేదీ తరువాత తెలియజేస్తారు

రాష్ట్ర విభజనకై స్వాతంత్ర్యపార్టీ అభ్యర్థన

విజయవాడ, జూలై 1 (పి టి ఐ)

రాష్ట్రాన్ని విభజ వడానికి తమ పార్టీ తీర్మానించినట్లయితే ఆంధ్ర ప్రదేశ్ స్వతంత్రపార్టీ కార్యవర్గం కేంద్ర పభుత్వాన్ని కోరినది ఈ సందర్భంగా కార్యవర్గం ఒక తీర్మానాన్ని ఆమోదించినది

రాష్ట్రంలోని పెక్కు ప్రాంతాలలో నిలకడగా ఉన్న కాటక పరిస్థితులపై ఈ కార్యవర్గ ఆందోళనను వ్యక్తంచేసినది పభుత్వ ప్రతిపక్షాలకు ఇచ్చే గ్రాంటు వచ్చే నాలుగురోజుల పెండాలని కరువు బాధితుల సహాయపనులను డిసెంబర్ వరకు కొనసాగించాలని సంకల్పించినది

గోధుమ దొంగవ్యాపారాన్ని స్వాధీనం చేసుకోవడంలో పభుత్వం విఫలమైనదని విచారం వ్యాపారాన్ని స్వాధీనం చేసుకొనగలదని రాష్ట్ర స్వాతంత్ర్యపార్టీ కార్యవర్గం కోరినది

అమెరికా బ్యాంకు రేటు 7 శాతానికి హెచ్చింపు

వాషింగ్టన్, జూలై 1 (రాయిటర్)

అమెరికా బ్యాంకు రేటు 7 శాతానికి హెచ్చించారు గత 52 సంవత్సరాలలోను ఇది అధికం కొత్త రేటు సోమవారం నుండి అమలులోకి వస్తుంది

రాష్ట్ర విభజనకై ప్రధానికి జై ఆంధ్ర జై తెలంగాణ సదస్సు అభ్యర్థన

కేంద్రం ఉపేక్షా భావంతో వ్యవహరిస్తున్నదని పలువురు నాయకుల విమర్శ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 1

"ఆంధ్ర ప్రదేశ్ విభజనకై ప్రజల అభ్యర్థనను అంగీకరించనందుకు" ఆంధ్ర-తెలంగాణాలకు చెందిన పలువురు వేర్పాటువాద నాయకులు కేంద్ర పభుత్వాన్ని విమర్శించారు ప్రజల అభిమతాన్ని అమోదించవలసిందిగా వారు ప్రధాని శ్రీమతి ఇందిరను అభ్యర్థించారు.

"ఆంధ్ర - తెలంగాణాలలో ప్రజాభిప్రాయాలపట్ల కేంద్ర పభుత్వం ఉపేక్షా భావంతో వ్యవహరిస్తున్నదని శ్రీయుతులు కన్నెగంటి విశ్వనాథం గొట్టిముక్కల సత్యనారాయణ మున్నగు ఆంధ్ర వేర్పాటు నాయకులు శ్రీయుతులు ఎన్ రామకోటేశ్వరరావు ఎ లక్ష్మీనారాయణ, సి జంగారెడ్డి, వి ముకుందరెడ్డి మున్నగు తెలంగాణా వేర్పాటువాదులు కూడా సదస్సులో పసంగించారు

అన్నింటిలోను తెలంగాణా పజలకు ఇబ్బందులేనని ఆయన అన్నారు అందుకనే తెలంగాణా వారికి పత్యేక రాష్ట్రం అవసరమని ఆయన అన్నారు

పత్యేక రాష్ట్రోద్యమం అంతరించాలేదని తదపరి ఎంబేయాలన్నదానిని గురించి పజలు ఆలోచిస్తున్నారని ఆయన అన్నారు

శ్రీయుతులు జూపూడి యజ్ఞనారాయణ, కోమరగిరి కృష్ణమోహనరావు సుందర సత్యనారాయణ జె చంద్రమౌళి పగడాల కోటయ్య మున్నగు ఆంధ్ర వేర్పాటు నాయకులు శ్రీయుతులు ఎన్ రామకోటేశ్వరరావు ఎ లక్ష్మీనారాయణ, సి జంగారెడ్డి, వి ముకుందరెడ్డి మున్నగు తెలంగాణా వేర్పాటువాదులు కూడా సదస్సులో పసంగించారు

బస్సుచెట్టుకు ఢీకొని పెక్కుమందికిగాయాలు

కడప జూలై 1 (పి టి ఐ)

కడపనుండి నెల్లూరువెళ్ళుతున్న బస్సు ఒక చెట్టుగట్టు వద్దనుండి ఎద్దేలకు పడి మళ్ళీ దాంతో ఒక కిల్వర్టుకు, చెట్టుకు ఢీకొన్న కారణంగా పెక్కుమంది పయాణికులు గాయపడ్డారు

ఇదివరకు పయాణం చేసిన వ్యక్తి కథనం ప్రకారం డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు అయితే ఇక్కడి పభుత్వ ఆస్పత్రిలో చికిత్సకు వేగంతో పయాణం చేసిన బస్సుహఠాత్తుగా రోడ్డును అతి ఎక్కువ వేగంతో ఈ పమాదం జరిగిందని ఆయన చెప్పారు

రహస్య ఆస్తిపాస్తుల సమాచారం తెలిపేవారికి బహుమతులు

న్యూఢిల్లీ జూలై 1 (యు ఎన్ ఐ)

ఆదాయాన్ని దాచిపెట్టినవారి సమాచారాన్ని తెలిపినవారికిగాని బహుమతులను ఆస్తిపాస్తులకు సంబంధించిన సమాచారాన్ని తెలిపేవారికి కూడా ఇస్తారు

అలా సమాచారంవల్ల పభుత్వానికి లభించే అదనపుపన్నులోపదిశాతాన్ని గరిష్ఠ పరిమితిలో 25వేల మేరకు బహుమతిగా ఇస్తారు

పత్యక్షపన్నుల దర్యాప్తు కమిటీ సిఫారసుల మేరకు 1964 బహుమతుల నిబంధనలను పభుత్వ సవరించింది

అనాప్పుడు ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమం

మైనర్ ఇరిగేషన్ గ్రామీణరోడ్లు ఇతర పథకాలపై రెండున్నర సంవత్సరాలలో 69 కోట్ల వ్యయం

న్యూఢిల్లీ, జూలై 1 (యు ఎన్ ఐ)

తరతరాలుగా అనావృష్టికి గురి అయ్యే ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమాన్ని పారంభించిన తరువాత 80 మాసాల కాలంలో 96కోట్ల పనిరోజులమేర ఉపాధి అవకాశాలను కల్పించారు

ఆ కార్యక్రమం కింద ఐదువేలకు పైగా మైనర్ ఇరిగేషన్ పథకాలను చేపట్టారని పణాళికా సంఘం జరిపిన సమీక్షలో వెల్లడయినది 6వేల మైనర్ ఇరిగేషన్ పథకాలవల్ల ఐదులక్ష హెక్టార్ల భూములకు నీటి వారుదల సౌకర్యం కొత్తగా ఏర్పడుతుంది లేదా ఇదివరకే ఉన్న సౌకర్యాలు మెరుగౌతాయి

గ్రామీణ పాంతాలలో కమ్యూనికేషన్లకు సంబంధించి రోడ్ల నిర్మాణం అనేది ముఖ్యమైన విషయం. రెండువేల గ్రామీణ రోడ్డు పథకాలను అమలుపరిచారు ఆ పథకాలకింద నిర్మిస్తున్న రోడ్ల నిడివి 14వేల కిలోమీటర్లు

ఆ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన భూసార పరిరక్షణ పథకాలవల్ల సుమారు ఐదులక్షల హెక్టార్ల భూములకు ప్రయోజనం కలుగుతుందని భావిస్తున్నారు

అనావృష్టికి గురిఅయే పాంతాల అభివృద్ధి కార్యక్రమం కింద మొత్తం వ్యయంలో 58శాతం బాటాతో మైనర్ ఇరిగేషన్ పథకాలు పథమ స్థానం ఆక్రమిస్తున్నాయి గ్రామీణ పాంతాలలో కమ్యూనికేషన్ సౌకర్యాలు రెండవ స్థానం వహిస్తున్నాయి మొత్తం వ్యయంలో కమ్యూనికేషన్ సౌకర్యాల కింద వ్యయ 28శాతం మిగతా సొమ్ము భూసార పరిరక్షణ పథకాలకు పథమ పక్షం మంచినీటి సరఫరా పథకాలపై ఖర్చయింది

112 కోట్లు కేటాయింపు

ఆ కార్యక్రమానికి గత రెండవ సంవత్సరంలో మొత్తం 112కోట్ల రూపాయలు కేటాయించారు వివిధ విభాగాల కింద కేటాయింపులు కింది విధంగా ఉన్నాయి

మైనర్ ఇరిగేషన్ పథకాలు, 68 కోట్ల 16 లక్షల రూపాయలు రోడ్ల నిర్మాణం, 28కోట్ల 36 లక్షల రూపాయలు, భూసార పరిరక్షణ పథకాలు, 9కోట్ల 16 లక్షల రూపాయలు, కొత్త అడవులపెంపకం పథకాలు 9కోటి 61లక్షల రూపాయలు, ఇతర పథకాలు 6కోట్ల 81 లక్షల రూపాయలు

కేటాయించిన నిధులు 114కోటి రూపాయలుకాగా మొత్తం వ్యయం 69కోట్ల 30 లక్షల రూపాయలు మాత్రమే 1970-71

మిగతా 2వ పేజీలో

అమెరికా, కెనడా, అర్జెంటీనాల నుండి గోధుమ కొనుగోలు

వాషింగ్టన్ కార్యాలయానికి ఆదేశాలు ఇచ్చినట్టు మంత్రి షిండే ప్రకటన

లుథియానా జూలై 1 (యు ఎన్.ఐ)

దేశంలో ఏర్పడిన ఆహారధాన్యాల కొరతను నివారించే ఉద్దేశ్యంతో అమెరికా కెనడా అర్జెంటినాలనుండి గోధుమ కొనుగోలుకై వాషింగ్టన్‌లోని భారత సరఫరా కార్యాలయాన్ని పభుత్వం ఆదేశించినట్టు వ్యవసాయశాఖ సహాయమంత్రి ఎ పి షిండే నేడు తెలియజేశారు

పధాని ఈ మధ్య కెనడాను సందర్శించినప్పుడు గోధుమ కొనుగోలు విషయమై కెనడా పభుత్వంతో చర్చించినదని శ్రీ షిండే నిన్న పత్రికా విలేకరులకు తెలిపారు

గోధుమసేకరణ సంతృప్తికరంగా జరుగలేదని షిండే అంగీకరించారు పంజాబ్‌లోని రైతులు తమవద్దగల మిగులు గోధుమను పభుత్వానికి విక్రయించడంద్వారా కాటక పాంతాల పజలకు ఆహారధాన్యాలను అందివ్వడంలో తోడ్పడాలని ఆయన కోరారు

గోధుమసేకరణ ధర పంజాబ్ రైతులకు ప్రోత్సాహకరంగాలేదని పభుత్వానికి తెలుసునని మధ్య సీజన్‌లో ధరను మార్చడం వీలుపడదని ఆయన అన్నారు వచ్చేరబీ పంటకాలంలో ఎక్కువ గోధుమను పండించేలా రైతులను ప్రోత్సహించడానికి పభుత్వం తగు చర్యలు తీసుకొనగలదని కూడా ఆయన తెలిపారు

దేశంలో ఏర్పడిన కాటకపరిస్థితులవల్ల తీవ్రమైన ఆహారకొరత ఏర్పడినదని క్రితం సంవత్సరం వర్షాలు తక్కువగా కురియడం మన దేశంలోనే అసియాఖండంలోనేపరిస్థితి ఆ విధంగా ఉన్నదని సోవియట్ యూనియన్ కూడా పెద్దమొత్తంలో ఆహారధాన్యాలను దిగుమతి చేసుకొనవలసి వచ్చినదని షిండే తెలిపారు

వసంతకాలపు పంటను ప్రావిన్సు గుజరాత్ మహారాష్ట్రలో కరువుసెగ చాలా క్షీణంగా ఉన్నదని అయిన అన్నారు

విదేశాలనుండి ఏ మేరకు ఆహారధాన్యాలను దిగుమతి చేసుకొనవలసి వచ్చినదని అయిన పశ్నించారు

ఇప్పటివరకు దేశంలో 41 లక్షల 81 వేల టన్నుల గోధుమను పభుత్వం సేకరించినది దీనిలో 16లక్షల టన్నులు పంజాబ్ రాష్ట్రంలోనే లభించాయి

పంజాబ్‌లో పన్నెండు లక్షల టన్నుల వరిధాన్యాన్ని సేకరించవచ్చునని పభుత్వం భావిస్తున్నది

రష్యాలో పర్యటించి అంజయ్య ఢిల్లీకి రాక

న్యూఢిల్లీ జూలై 1 (పి టి ఐ)

ఆంధ్ర పదేశ్ కార్మికశాఖ మాజీమంత్రి శ్రీ టి అంజయ్య రష్యాలో మూడు వారాలు పర్యటించి నేడిక్కడికి తిరిగి వచ్చారు

ఆయన తన పర్యటనలో రష్యా పధాన మంత్రి కొసిగిన్‌ను కలుసుకొన్నారు

చైనా అణ్వాయుధ పరీక్షపై చౌఎన్‌లై వివరణ

టోక్యో, జూలై 1 (రాయిటర్)

నిక్సన్ బ్రెజ్నేవ్ శిఖరాగ్ర చర్చలు జరిపినప్పుడు అణ్వాయుధ పరీక్షను జరపాలను తమ పభుత్వం సంకల్పించుకొనలేదని యాదృచ్ఛికంగా మాత్రమే చైనా అణ్వస్త్ర పాటవ పరీక్ష ఇటీవల జరిపినదని చైనా పధాని చౌ ఎన్ లై తెలిపినట్టు పెకింగ్‌లోని జపనీస్ వర్గాలు సూచించాయి

చైనా అణ్వస్త్రాలు కేవలం రక్షణ నిమిత్తమేనని ఇతర దేశాలను బెదరించడానికి కాదని పెకింగ్‌లోని జపాన్ రాయబారి ఇషిరో ఒగవాకు ఆయన తెలియజేసినట్టు జపాన్ వారా సంస్థ క్యోడో తెలియజేసినది

చైనా అణ్వస్త్ర పరీక్ష జరపడంపై గత వారం జపాన్ అసంతృప్తి తెలిపినది

గఫూర్ నాయకత్వాన 15 మంది సభ్యులతో బీహార్ మంత్రివర్గం

న్యూఢిల్లీ, జూలై 1 (యు ఎన్ ఐ)

బీహార్ కాంగ్రెస్ లెజిస్లేటర్‌పార్టీ నూతన నాయకుడు శ్రీ అబ్దుల్ గఫూర్ ముఖ్యమంత్రిగా 15 మంది మంత్రులతో కూడిన మంత్రివర్గం రేపు పాట్నాలో పమాణ స్వీకారం చేస్తుంది

తొలిమంత్రివర్గంలో జూనియర్ స్థాయి మంత్రులుకూడా ఉండవచ్చునని శ్రీ గఫూర్ పత్రికాగోష్ఠిలో అన్నారు తమ మంత్రివర్గ అంతా పెద్దదీకాదు చిన్నదీ కాదు అని ఆయన వివరించారు

పాండే మంత్రివరంలో 40 మంది సభ్యులు ఉండేవారు ఇప్పుడున్న సూచనల పకారం గఫూర్ మంత్రివర్గం అంతకంటె కొద్దిగా పెద్దగా ఉంటుంది జూలై 9 న బడ్జెట్ సమావేశాలు పారంభమైన తర్వాత మరికొందరిని మంత్రివర్గంలోకి తీసుకోవచ్చు

బీహార్ కాంగ్రెస్ లెజిస్లేటర్‌పార్టీ నాయకత్వానికి శ్రీ గఫూర్ నియామకాన్ని నేడు అధికారికంగా పకటించడంతో రాష్ట్ర రాజకీయ సమస్య పూర్తిగా పరిష్కారమైంది శ్రీ గఫూర్ నియామకాన్ని పధాన మంత్రి ఆమోదించినట్టు ఎ ఐ సి సి పధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్ పకటించారు

కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ సదస్సు ప్రారంభం మాస్కోకు బయలుదేరి వెళ్ళడానికి ముందు ఎర్కిండ్ కమిటీ సమావేశంలో ఆమోదించిన పేరునే ఆయన పార్టీ నాయకుడిగా శ్రీ గఫూర్ నియామకాన్ని కాన్ఫిడెంట్ ఆమోదించినట్టు తెలిపారు

గఫూర్‌ను బీహార్ పార్టీనాయకుడుగా నియమించినందుకు రైల్వేమంత్రి శ్రీ ఎల్. ఎన్ మిశ్రా నేతృత్వం పంపుడు నాయకుడుగా పక్షం పకటించారు

విదేశీ మద్యంపై ఒకేరీతి సుంకం విధింపు

దక్షిణ రాష్ట్రాల నిర్ణయం

కొచ్చిన్, జూలై 1 (యు ఎన్ ఐ)

మనదేశంలో తయారయ్యే విదేశీ మద్యాలపై ఒకేరీతి ఎక్సైజ్ సుంకాన్ని విధించడానికి పాండిచేరీ తప మిగిలిన దక్షిణ రాష్ట్రాలన్నీ అంగీకారం తెలుపుకొన్నాయి.

కేరళ ముఖ్యమంత్రి శ్రీ సి. అచ్యుత మీనన్ వేడుక్కడ పత్రికా పతినిధులతో మాట్లాడుతూ ఈవిషయం వెల్లడించారు అయిన హైదరాబాదులో జరిగిన దక్షిణ రాష్ట్రాల మండలి సమావేశానికి హాజరయి వేడుక్కడికి తిరిగి వచ్చారు

ఈ రాష్ట్రాలకు చెందిన ఎక్సైజ్ శాఖాధికారులు ఈ విషయమై సంప్రదింపులు జరిపి ఒకేవిధమైన సుంకం రేటునునిర్ణయిస్తారని ఆయన చెప్పారు.

పరకాలబాద్ తాలూకాలో కలరా వ్యాధివల్ల వందమంది మృతి

(ఆంధ్రభూమి విలేకరి)
వికారాబాదు జూలై 1

వికారాబాద్ తాలూకాలోని 45 గ్రామాలలో కలరావ్యాధి పోకినందువల్ల మూడు వారాలలో 96 మంది చెందినట్టు తెలుస్తున్నది వెద్యశాఖాధికారులు అవసరమైన చర్యలు గైకొంటున్నప్పటికీ కలరావ్యాధిని నిరోధించడం కష్టసాధ్యంగాఉంది.

కాటక పరిస్థితి నీటికొరతే ఈ వ్యాధి వ్యాప్తికి కారణమని భావిస్తున్నారు

కలరా సోకిన కొన్ని గ్రామాలలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ వి రామారావు, వెద్య తదితర అధికారులు ఇటీవల పర్యటించారు

ఇప్పటివరకు 60 వేల కలరా నిరోధక టీకాలు ఇచ్చారని అంటువ్యాధులకు గురి అయిన వారికోసమని వికారాబాద్ మామిన్ పేట, కోటపల్లి, ధారూర్ పూడూరు లో పత్యేక చికిత్సా కేంద్రాలు ఏర్పాటు చేసారని వైద్యాధికారులు చెప్పారు.

ఆందోళన ఉధృతంచేయాలని ప్రైవేట్ కాలేజి టీచర్ల నిర్ణయం

విజయవాడ, జూలై 1 (యు ఎన్ ఐ పి టి ఐ)

ఆంధ్ర వెంకటేశ్వర యూనివర్సిటీ పరిధిలోని ప్రాంతాలలోని అనుబంధ ప్రైవేటు కళాశాలల టీచర్లు వచ్చేవారంలోపు తమ సమ్మెను తీవ్రతరం చేయడానికి నిర్ణయం గైకొన్నారు.

అనుబంధ కాలేజి టీచర్ల సౌకర్యసంఘం సమావేశంలో నేడిక్కడ నిర్ణయం గైకొన్నారు.

ఆంధ్రప్రదేశ్ టీచర్లసంఘం సమన్వయ మండలి పతినిధులకు విద్యాశాఖ కార్యదర్శికి మధ్య నిన్న జరుగుతుంటం హైదరాబాద్‌లో జరిగిన చర్చల వివేదికను పరిశీలించిన పిమ్మట సౌకర్యసంఘం ఈ మేరకు నిర్ణయం గైకొన్నదని పధాన కార్యదర్శి శ్రీ జె మాణిక్యరావు విడుదలచేసిన ఒక పకటనలో తెలియజేశారు

వచ్చేవారం నుండి ఈ టీచర్ల సమస్యలకోర్కెల సాధనకై పదర్శనలను, నిరాహార దీక్షలను జరుపుతారని ఆయన పేర్కొన్నారు

వీరికోర్కెలతీర్చడంతోపాటుగా హైదరాబాద్‌లో త్వరలో పదర్శనను, నిర్వహించడంతో పాటు పభుత్వ వైఖరిని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని కళాశాలల్లో సమావేశాలు జరుపాలని నిర్ణయించినట్టు ఆయనచెప్పారు

నీటి కొరతవల్ల పంట దెబ్బతినకుండా రక్షణ

ఐదవ ప్రణాళికలో భాగంగా పరిశోధనా కార్యక్రమం అమలు

న్యూఢిల్లీ, జూలై 1 (యు ఎన్ ఐ)

కరువు ప్రాంతాలలోనూ, నీటివనరులు లేని ప్రాంతాలలోనూ, అనావృష్టికి గురియైన ప్రాంతాలలోనూ పంటలను రక్షించడానికి భారత వ్యవసాయ పరిశోధనాసంస్థ పరిశోధనా కార్యక్రమాలను రూపొందించింది

ఐదవ ప్రణాళికలో చేర్చే ఈ కార్యక్రమాలకు నేడు ఇక్కడ జరిగిన కార్యక్రమ నిర్వాహకుల సమావేశంలో తుది రూపం ఇచ్చారు

దేశంలోని పెక్కు ప్రాంతాలలో వర్షపాతం మూడేళ్లు అనావృష్టివల్ల పంటలు దెబ్బతిని ఆహారకొరత ఏర్పడడంతో ప్రభుత్వం ఇప్పుడు ఇటువంటి కార్యక్రమాలను గురించి యోచిస్తున్నది

నీటి వనరులు అసలేలేని మూడుకోట్ల 90 లక్షల హెక్టార్ల భూమిలో అడవులను పెంచడం ఇసుక దిబ్బలను స్థిరీకరించడం గాలివల్ల నేల కోతపడకుండా నిరోధించడం గొర్రెల పెంపకం, ఉష్ణ ఎడారి ప్రాంతాలలోనూ, శీతల ఎడారి ప్రాంతాలలోనూ నివసిస్తున్న రైతుల ఆదాయం పెంచడం వంటి కార్యక్రమాలను ఈ కొత్త పథకాలలో చేర్చారు

అమెరికాలో అరిజోనా యూనివర్సిటీలో చేసినట్టుగా గాలి నిండిన పాలిథిన్ ఇళ్లలో అధికోష్ణత్రి రకాలను పండించే కార్యక్రమాన్నికూడా ఐదవ ప్రణాళిక కాలంలో చేపడతారు.

నీటి వనరులు పూర్తిగా కొనవడనికుర్యతరహా ప్రాంతాలలో తుంటల క్రింద వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి వేలాడుతున్న తీమను పరిరక్షించుకోవడానికి చర్యలు గైకొంటారు

వర్షపాతం అధికంగా ఉన్న ప్రాంతాలలో వర్షాలు లేని కాలంలో 45 అంగుళాల వర్షపాతి ప్రదేశాలకు పెట్టడానికి వరదలవల్ల దెబ్బతినని రకాలను పండించడానికి చర్యలు గైకొంటారు.

ఎగువన సముద్ర తలంకంటె ఎత్తయిన ప్రాంతాలలో వ్యవసాయం గురించి ఇంతవరకు తగినంత శ్రద్ధ చూపించలేదు. ఇటువంటి ప్రాంతాలలో కూరగాయలు పండ్లు పండించడం, పూల తోటలు పెంచడం విత్తనాలు ఉత్పత్తి చేయడం, సంరక్షణ పద్ధతిలో గొర్రెల పెంపకం ఇటువంటి చర్యలకు ఇక ముందు అధికంగా ప్రాధాన్యం ఇస్తారు.

వ్యవసాయమే ప్రధాన వృత్తిగా ఉన్న ప్రాంతాలలో వ్యవసాయ పాలిటెక్నిక్‌లు నెలకొల్పాలని ప్రాజెక్టు నిర్వాహకులు సూచించారు.

సమ్మె కారణాలపై స్టేట్ బ్యాంక్ సిబ్బంది వివరణ

హైదరాబాద్, జూలై 1

విజయవంతంగానే పనిచేసే ఉద్యోగిపై చేయజేసుతున్న జారీపై తగుచర్యతీసుకోవాలన్న న్యాయమైన కార్యక్రమాన్ని మేనేజ్‌మెంట్ అంగీకరించనందువల్ల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సమ్మె ప్రారంభమైనదని జాతీయ బ్యాంకు మేనేజ్‌మెంట్ దినిని అంగీకరించలేకపోవడం వల్లనే సమస్యలు పరిష్కారం చేస్తున్నదని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్ ప్రధానకార్యదర్శి శ్రీ పి లక్ష్మీనర్సయ్య ఒక ప్రకటనలో అన్నారు

భారత-బంగ్లాదేశ్ మైత్రి దృఢతరం చేయాలని ప్రజలకు దీక్షిత్ విజ్ఞప్తి

హైదరాబాద్, జూలై 1 పి.టి.ఐ

ప్రజాస్వామ్యం, సెక్యులరిజం ప్రాతిపదికపై నిర్మాణమైన భారత - బంగ్లాదేశ్ స్నేహాన్ని దృఢతరం చేయాలని కేంద్ర హోం వ్యవహారాలమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ నేడు అభ్యర్థించారు

ఇండో-బంగ్లాదేశ్ మైత్రీ సంఘం, భారత-బంగ్లాదేశ్ విద్యా సాంస్కృతిక అకాడమీ నూతన కార్యాలయాలకు ఇక్కడ శంకుస్థాపన చేస్తూ ఆసేక భాషలు, మతాలకు అతీతమైన హైదరాబాద్ నగరం ఈ విషయంలో పముఖ పాత్ర వహించవలసి ఉందని ఆయన అన్నారు.

భారత-బంగ్లాదేశ్ మైత్రీసంఘం పోషకుడు, హోం మంత్రి ఉమాశంకర్ దీక్షిత్ నరసింహారావు, సంగీతకళాకారుడు శ్రీ తలిపిడ్డితి తదితరులు ప్రసంగించారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్.ఎ. జాసిత్ వందన సమర్పణ చేశారు.

160 ఆటోలు, టాక్సీ డ్రైవర్లపై కేసులు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 1

టాక్సీ, ఆటో రిక్షాల డ్రైవరు మీటరు తప్పుగా చూపించి కాస్త దూరానికి కూడా హెచ్చు కిరాయ వసూలు చేస్తున్నట్టు వచ్చిన ఫిర్యాదులను పురస్కరించుకొని ట్రాఫిక్ పోలీసులు నగరంలోని పెక్కుచోట దాడులు జరిపి 160 మంది టాక్సీ ఆటో డ్రైవర్లను పట్టుకుని వారిపై కేసు నమోదు చేసినట్టు నగర పోలీస్ ట్రాఫిక్ డిప్యూటీ కమిషనర్ నేడొక ప్రకటనలో తెలిపారు

పిస్పై ఆర్ టి ఎ. అధికారులు విచారణ జరపడమే కాకుండా అవసరమైతే మీటర్లకు కూడా సీలు వేసారని ప్రకటనలో పేర్కొన్నారు.

గోధుమ సేకరణ ధర 100 రూపాయలుగా నిర్ణయించాలని విజ్ఞప్తి

బెంగుళూరు, జూలై 1 (పి.టి.ఐ)

గోధుమ సేకరణధర క్వింటాల్ 100 రూపాయలు ఉండేలా పెంచాలని సౌవలిసుపార్టీ సాధారణ మండలి నేడు కోరింది రసాయనిక ఎరువులు, వితనాలు వ్యవసాయ పరికరాలు యంత్రాలు మున్నగు వాటిని చవక ధరలకు రైతులకు సరఫరాచేయాలని ఈ మండలి అభ్యర్థించింది.

అమ్మకం ధరలు ఉత్పత్తిధరకు ఒక టిన్నర రెట్లు ఉండాలని, రాష్ట్ర సరకుల ధరలు రెండు రకాల మార్కెట్‌లు ఉండటానికి వీలులేదని మండలి సూచించింది

గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని బలహీనవర్గాలకు గోధుమ కిలోకు 75 పైసలు చొప్పున సబ్సిడీ ధరకు అమ్మాలని వ్యవసాయ కార్మికులు కనీస వేతనాన్ని రోజుకు బదు రూపాయలుగా నిర్ణయించాలని ఈ మండలి సమావేశంలో ఆమోదించిన ఒక తీర్మానంలో కోరారు.

భీమదేవరపల్లి సమితి చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదన

కరీంనగర్, జూలై 1

భీమదేవరపల్లి పంచాయతి సమితి అధ్యక్షుడు శ్రీ రంగారావుపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ 11మంది సర్పంచులు నోటీసు ఇచ్చి ఈ నోటీసు పతిని గురువారంనాడు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్‌కు అందజేశారని సమితి పరిషత్ శ్రీ శ్రీరామచంద్రరావు తెలియజేశారు.

ఈ నోటీసు మేరకు ఈనెల 20వ తేదీన సమితి సర్వసభ్య సమావేశం ఏర్పాటుచేసినట్టు ఆర్ డి.వో. తెలియజేసారని శ్రీ శ్రీరాంరెడ్డి తెప్పారు.

రెండు మూడేళ్లలో చైనా ఖండాతర వేధి కిపణులు తయారీ

న్యూఢిల్లీ, జూలై 1 (యు ఎన్. ఐ)

మరి రెండు మూడేండ్లలో మూడు మెగా టన్నుల అణ్వస్త్రాలకి వాహకంగా ఉపయోగపడే ఖేదిత క్షిపణులను చైనా తయారు చేయగలదని అమెరికన్ అధికారులు పేర్కొన్నట్టు "న్యూస్ అండ్ వర్ల్డ్ రిపోర్టు" అనే అమెరికన్ పత్రిక వెలడించింది ఈ క్షిపణులు 11 వేల కిలో మీటర్ల దూరాన గల లక్ష్యాన్ని ఛేదించగలవు

చైనాకు ఇప్పటికే ఎనుగు వేల కిలో మీటర్ల దూరంలోని లక్ష్యాలను నిర్మూలించగల క్షిపణులున్నాయని అమెరికన్ ప్రధాన సేనానుల మండలి అధ్యక్షుడైన అడ్మిరల్ థామస్‌మూర్ అని పాయపడ్డారు.

6600 కిలో మీటర్ల దూరలో లక్ష్యాలను ఛేదించగలుగుతాడా తంవేధి క్షిపణులను తరలోనే చైనా సిద్ధం చేసుకోబోతున్నది క్షిపణులను పయోగించడానికి ఉపకరించే జలాంతర్గామి సైతం చైనాకు ఉన్నది.

చైనాలో అణుశక్తి రియాక్టర్లు ఉన్నాయి చైనాకు గల వాహక క్షిపణులకు సరిపడినన్ని అణ్వస్త్రాలను సమకూర్చు కోవడానికి కావలసిన ప్లుటోనియంను అందులో ఒక రియాక్టర్ తయారు చేయగలదు.

చైనాకు గల అణ్వస్త్రాలలో 7 మెగా టన్నులు అంటె 70 లక్షల టన్నుల టిన్ మెట్ల్ సమానమైన విధ్వంసక పాటవం కలవాటి వరకు ఉన్నాయని తెలుసున్నది. పొలోషియా, నాగసాకి నగరాలపై 1945 లో పయోగించిన అణుబాంబుల విధ్వంసక పాటవం 20 వేల టన్నులు మాత్రమే అంటె చైనా అణ్వస్త్రాలు ఎంత శక్తివంతమైనవో విదితమౌతుంది

చైనాకుగల క్షిపణుల సంఖ్య ఇదమిద్ధమని తెలియదు 8200 కిలో మీటర్ల శ్రేణి కలవి 25 నుండి 30 దాకా 1360 కిలో మీటర్ల శ్రేణికి చెందినది 30 నుండి 50 దాకా ఉండవచ్చునని పశ్చిమ రాజ్యాల అంచనా

అయితే 1980 నాటికి తక్కువ ప్రాణికల క్షిపణులు 200 ఖండాంతరవేధి క్షిపణులు 150 దాకా చైనా సమకూర్చుకోగలదని సోవియట్ వర్గాలు పేర్కొంటున్నాయి.

క్షిపణులలో అభివృద్ధే కాక బాంబర్లను కూడా త్వరిత గతిన చైనా పెంపొందిస్తున్నది 4800 కిలో మీటర్ శ్రేణికి చెందిన జెట్ బాంబర్లు ఇప్పటికే 100 దాకా ఉన్నాయి

సోవియట్ సూపర్ సోనిక్ మిగ్-19 తరహా బాంబర్ల సమూహాన్ని చైనీస్ ఇంకా నీరు మెరుగు పరచాడు ఈ రకానికి చెందినవి 200 విమానాల దాకా ఉన్నాయి యుద్ధంలో అణ్వస్త్రాలను ప్రయోగించడానికి ఉపకరించే బాంబర్లు చైనాకు 300 దాకా ఉన్నాయని అంచనా వేస్తున్నారు

చర్చల అనంతరం దీక్షిత్ ఢిల్లీ ప్రయాణం

(1వ పేజీ తరువాయి)

నాయకులు సమావేశమై పరస్పరం సమాలోచనలు జరుపుకొని పరిష్కారం సూచించాలని పరిస్థితి క్లిష్టంగా ఉంది కాబట్టి చాలా జాగరూకతగా వ్యవహరించాలని ఆయన అన్నారు

సమైక్య రాష్ట్ర పరిధిలోనే పరిష్కారం కనుగొనాలనుకు టున్నారా లేక రాష్ట్ర విభజనకూడా పరిష్కారమార్గాలలో ఒకటా అని ఒక విలేకరి ప్రశ్నించగా శ్రీ దీక్షిత్ సమాధానం చెప్ప నిరాకరించారు

విలేకరి తన పశ్నకు సమాధానం రాబట్టడానికి పట్టుబట్టగా రాష్ట్రంలోని అగనాయకులు వేర్పాటువాదులు తానీయండి, సమైక్యవాదులు కానీయండి అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం కుదరాలని శాశ్వత సమైక్యవాదులు, శాశ్వత వేర్పాటువాదులు ఎవరూ లేరని ఒకప్పుడు వీర వేర్పాటువాదులైన నేతలు ఈనాడు సమైక్యత సాధిస్తే బాధ పడిపోతుం దనుకొంటున్నారని ఆయన అన్నారు

అనేక పశ్నలకు మొదట సమాధానాలు లభిస్తేకాని పరిష్కారానికి సర్వజనామోదం రాదని ఆయన అన్నారు

కొందరు మిత్రులు రాష్ట్రపతిపాలన కొనసాగాలంటున్నారని సమయం ఎక్కువగా లేదని కూడా ఆయన అన్నారు.

శ్రీ దీక్షిత్ నిన్న మాజీమంత్రి శ్రీ పి వి నరసింహారావుతో చర్చలు జరిపారు రాష్ట్రస్పీకర్ శ్రీ పి రంగారెడ్డి, శ్రీ పి వి రాజు, శ్రీ విజయభాస్కరరెడ్డితో వేర్వేరుగా చర్చించారు నేడు వివిధ వర్గాలవారితో మాటాడారు. ఇవాళ ఉదయం కూడా శ్రీ పి వి నరసింహారావుతోను తదితరులతో శ్రీ పంత్ సుదీర్ఘ సంభాషణలు జరిపారు.

నాయకులతో చర్చల అనంతరం కేంద్ర మంత్రులు గవర్నరు సంజీవయ్య శ్రీ సరీనను పిలిచి 40 నిముషాలసేపు మాటాడారు

శ్రీ దీక్షిత్‌తో మాట్లాడిన వేర్పాటువాదులు సమైక్యతావాదులు చర్చల పట్ల సంతృప్తి పకటించారని యు ఎన్. ఐ తెలిపినది ఆంధ్ర వేర్పాటువాదులు శ్రీ ఐసిరెడ్డి, శ్రీ కృష్ణమూర్తి రాయుడు సైతం వేర్పాటుతప్ప మరేదో పరిష్కారం ఉందని కేంద్రం భావిస్తే ఆపరిష్కారాన్ని ఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణ సమితికి నివేదించడానికి సంసిద్ధత తెలిపారు

ఉభయ ప్రాంతాల సమైక్యవాదులు చాలా సంతోషంగా ఉన్నారు. త్వరలో పభుత్వం ఏర్పాటుచేయడానికి పరిష్కారాన్వేషణ భారం కేంద్రం వహించడం వారి సంతోషకారణమైనట్లు తెలుసున్నది

తెలంగాణా కాంగ్రెస్ ఫోరం అధ్యక్షుడు డాక్టర్ చెన్నారెడ్డి ఇవాళ ఉదయం రాజ్‌భవన్ వెళ్ళి శ్రీ దీక్షిత్‌ను కలుసుకొని 40 నిముషాలు మాటాడారు

రాష్ట్రపతిపాలన పొడగించినా అభిపాయ సేకరణ నవంబరులోనో, డిసెంబరులోనో జరపాలని శ్రీ దీక్షిత్ ఈ సూచనను తోసిపుచ్చలేదని శ్రీ చెన్నారెడ్డి చెప్పారు శ్రీ దీక్షిత్ ఆ రకంవాది అన్ని విషయాలూ ఆలోచించడానికి సిద్ధంగా ఉన్నవ్యక్తి అని ఆయన వ్యాఖ్యానించారు సమైక్యతావాదులను శ్రీ పంత్ కూడా దీసున్నారు వేర్పాటువాదులు ఏకగ్రీవంగా ఉన్నారు అని ఆయన అన్నారు. శ్రీ రాజ పిల్లుతోసహా అరుగు జేసరుకు సమైక్యతావాదులు ఉమ పభపాదనలపట్ల తెలంగాణా పజలకు నిజమైన పయోజనాలు చేకూరగలవన్నారు

శ్రీయుతులు రాజారాం, మాణిక్‌రావు పభృతులు కూడా కేంద్ర మంత్రులతో చర్చలు జరిపి తెలంగాణా పయోజనాలకు భంగం కలుగరాదన్నారు

పోషించుకోలేక బిడ్డల అమ్మకం

తువనేశ్వర్, జూలై 1 (యు ఎన్ ఐ)

కుటుంబ సభ్యులకు అన్నం పెట్టలేక కోరాపుట్ జిల్లాలో తలిదండ్రులే తమ ఇద్దరు కూతుళ్లను ఇతరులకు విక్రయించినట్టు మరొక వ్యక్తి ఉరిపోసుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు మాజీ మంత్రి శ్రీ దండపాణి ఒరిస్సా గవర్నర్‌కు రాసిన ఒక లేఖలో తెలిపారు

వర్షాభావ పరిస్థితివల్ల పంటలు దెబ్బతిన్న రైతులు విపుత్ వృత్తిని స్వీకరిస్తున్నారని కూడా ఆయన లేఖలో పేర్కొన్నారు

మరోసారి దాడిజరిగితే పాకిస్తాన్‌కు విధిగా ఆయుధ సహాయం

తెహరాన్ రెడియో వ్యాఖ్యాత ప్రకటన

తెహరాన్ జూలై 1 (రాయిటర్)

మరోసారి పాకిస్తాన్‌పై దాడిచేసే తప్పు ఇరాన్ తన ఆయుధాలను భారత దేశానికి వ్యతిరేకంగా ఉపయోగించ దని తెహరాన్ రేడియో హామీ ఇచ్చింది

యుద్ధ సామగ్రిని, ఆయుధాలను ఇరాన్ విపరీతంగా సేకరించు కొనడంపట్ల ఆలిండియా రేడియో వ్యాఖ్యాత ఒకరు అందోళన వ్యక్తం చేసూ ఈ ఆయుధాలను భారతదేశానికీ వ్యతిరేకంగా ఉపయోగించవచ్చునని పకటించిన టియ సందేహాలకు తెహరాన్ రేడియో వ్యాఖ్యాత సమాధానమిస్తే పాకిస్తాన్ మరొక సారి దాడికి గురియైతే పాకిస్తాన్‌కు సహాయం చేయడానికి ఇరాన్ వెనుకాడదని పకటించారు

ఇరాన్ మిత్ర దేశమైన పాకిస్తాన్‌పై తిరిగి దాడి జరిగి సహాయంకొరకు పాకిస్తాన్ అభ్యర్థించటం జరిగితే ఇరాన్ తప్పక సహాయం చేస్తుందని ఆయన అన్నారు

అనంతపురంలో మంచినీటి కొరత నివారణకు 135 వేలు

(ఆంధ్రభూమి విలేకరి)

అనంతపురం, జూలై 1

అనంతపురం పట్టణంలో మంచి నీటి కొరతను తీర్చడానికి జిల్లాకలెక్టర్ ఒకలక్ష 35వేల రూపాయలను మంజూరు చేశారు. మున్సిపల్ కమీషనర్ శ్రీ వి. వి రామచంద్రరావు ఈ విషయం తెలియజేసూ, అరవింద నగర్‌లో పంపులను అమర్చే విధానాన్ని విస్తరింపజేయడానికి 45 వేలను, మూడుతిప్ప నగర్‌లో వాటర్ టాంక్‌ను నిర్మించడం కొరకు 65వేలను, ఇదే ప్రాంతంలో పంపులను అమర్చేవిధానం విస్తరింప జేయడానికి 25వేలను ఖర్చుచేసారని చెప్పారు

పట్టణంలోని గుడిపెం నివాసుల ప్రాంతాలలో 28 గొట్టపు బావులను త్రవ్వించారు గొట్టపు బావులకు అమర్చే నిమిత్తం 20 ఆటోమెటిక్ పంపుస్టోవులుకూడా కలెక్టర్ మంజూరు చేశారని శ్రీరామచంద్రరావు చెప్పారు

బ్యాంక్ ఆఫ్ బరోడా సిబ్బంది సంఘం విజయోత్సవం

హైదరాబాద్, జూలై 1

బరోడా బ్యాంక్ ఉద్యోగుల అఖిలభారత సమాఖ్య పాతినిధ్యానికి గురంపు లభించిన సందర్భంలో రాష్ట్రంలోని బరోడా బ్యాంకు ఉద్యోగుల సంఘం ఈ నెల 28న విజయోత్సవం జరుపుకున్నది.

ఈ ఉత్సవానికి ఎన్ యు.బి ఇ ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షుడు శ్రీ పి లక్ష్మీనరసయ్య ముఖ్య అతిథిగా వచ్చారు. ఎన్. యు బి ఇ నాయకులు శ్రీయుతులు కె జె దీక్షిత్, శ్రీ ఎ శ్రీనివాసాచారి బరోడా బ్యాంక్ ఆఫీసర్ల సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ పి మోహన్‌రావు శ్రీయుతులు వై సి రావు జి శ్రీనివాసరావు శ్రీ పి ఎ పద్మనాభన్ తదితరులు బరోడాబ్యాంక్ సిబ్బంది సంఘం ఆశయాలను లక్ష్యసిద్ధిని వివరించారు.

భారత పభుత్వ ఫైనాన్సర్ కమిషనర్ వెరిఫికేషన్ జరిపి బరోడా బ్యాంక్ ఉద్యోగుల అఖిలభారత సమాఖ్యకు గుర్తింపు ఇచ్చారు

ఉత్సవానికి వచ్చిన అతిథులకు బరోడా బ్యాంక్ సిబ్బంది సంఘం పధాన కార్యదర్శి శ్రీ పి డి రావు స్వాగతం చెప్పారు శ్రీ వై సూర్యనారాయణ అధ్యక్షత వహించారు

పరిపాలనా యంత్రాంగంలో లోపాలవల్ల 5వ ప్రణాళిక విఫలమయ్యే ప్రమాదం

కేంద్రప్రభుత్వ అధికారుల సమాఖ్య హెచ్చరిక

న్యూఢిల్లీ జూలై 1 (యు ఎన్ ఐ)

ఐదవ ప్రణాళిక అమలు జరగడం పారంభం కాబోతున్న తరుణంలోదేశంలో పరిపాలనా యంత్రాంగంలో అత్యంత తీవ్రమైన పరిస్థితినెలకొంటున్నదనీ ఈదుస్థితికి కారణాలను నిర్ధారణచేసి తొలగించకపోతే పణాళిక దారుణంగా విఫలం కాగలదని కేంద్ర పభుత్వ అధికారుల అఖిల భారత సమాఖ్య నేడు ఒక పకటనలో హెచ్చరిక చేసింది

జాతీయపరిస్థితి విషమంగాపరిణమిస్తుందా దాన్ని ఆ పకటన పభుత్వం దృష్టికి తెచ్చింది ఆ పకటనలో ఈ క్రింది అంశాలున్నాయి.-

శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి తమ తదితరేతర నేపథ్యం పలులో పబలుతున్నది. ధరలు అదుపు హద్దులేకుండా పెరిగిపోతున్నాయి పభుత్వాధీనంలోని పంపిణీ యంత్రాంగం ఛిన్నాభిన్నమయ్యే పమాదం ఏర్పడింది మందులు, అవసరమైన పరికరాలు సకాలంలో అందనందున అసుపత్రులలో ఎందరో పాణాలు కోలుతున్నారు

అసుర అరుదుగా ఉన్న దేశీయద్రవ్యం విదేశీమారక ద్రవ్యం లనవసరంగా ఖర్చు చేయడం జరుగుతున్నది.

ఇటీవల అనేక మంది అమూల్యమైన పాణాలను బలిగొన్న బోయింగ్ విమాన పమాదం పాధాన్యతల నిర్ణయంలోని అవకతవకలకు నిదర్శనం.

ఇటువంటి తీవపరిస్థితి ఏర్పడగా పాలకవర్గం నిజాన్ని కప్పి పుచ్చడం, పకంగా చిత్రించడం, పదారసారనాలను దుర్వినియోగం చేయడం, శాంతి భద్రతల రక్షణ బలహీనాన్ని యథేచ్ఛగా ఉపయోగించడం, పతిష్ఠకోసం పాకులాడడం, బెదరింపులకు తలపడడం" అనే వైఖరిని అవలంబిస్తున్నది

దేశంలో సివిల్ సర్వీస్ పత్యర్థి బిరాలుగా చీలిపోవడం అత్యంత విషాదకరం అందోళనాకరంగా ఉన్నది తమ తమ హక్కులను గురించి పోటీ పడే వర్గాల వాదనల దృష్ట్యా విస్తృత జాతీయ పయోజనం పాతిపదికపై పస్తుతం తలెత్తిన వివాదాలను పరిష్కరించాలి

జాతీయ జీవనంలో పన్నా భుస్తుల తత్వం స్వప్రయోజనపరత్వం, విపరీతమైన పదవీకాంక్ష, నైతిక సమస్యలపట్ల వైముఖ్యం, అధికార పదవుల్లో సౌఖ్యానికి దుబారాఖర్చుకు పాధాన్యం ఇవ్వడం పబలిపోయినవి. పరిపాలనా నిర్వహణ సౌలభ్యం పూర్తిగా విస్మరించడం జరిగింది. పెత్తందారీ తత్వం పబలినది.

విధానాల నిర్ణయం నిపుణుల సంహాపై ఆధారపడనదిగా ఉండటంలేదు అవాస్తవికమైన విధాన నిర్ణయాలు గైకొనడంవల్ల వాటిని అమలు జరపడం కష్టసాధ్యమౌతున్నది. పరిపాలనా యంత్రాంగపు నిర్వాహకులలో స్వార్థంతో కూడిన వాతావరణంవల్ల చిక్కు లెర్పడుతున్నాయి.

నానాటికి విషమిస్తున్న పజల సమస్యలను పరిష్కరించడంలో పధాన పాత్ర వహించవలసిన అధికారవర్గం తన పాత్రధోరణిలోనే కొనసాగిస్తూ వలసాపడానికి ఎవరు ఎక్కువగా తగినవారనే వ్యర్థ వాదోపవాదాలలో చిక్కుబడుతున్నది ఇండస్ట్రియల్ శాస్త్రవేత్తలుకూడా గుమాస్తాలుగా ఉండాలనేవాదనసైతం వినవచ్చింది.

దేశంలో తీవమైనవిపత్తులు సంభవించినప్పుడు వెంటనే దానికి కారణాలు కనుగొని అది పునరావృతంకాకుండా నివారించేందుకై సరియైన పద్ధతేలేదు తంచుగా నిందితులైనవారే న్యాయనిర్ణేతలుగా వ్యవహరించేతీరులో దర్యాప్తులు జరుగుతున్నాయి. 1962లో చైనాతోయుద్ధంద్వారా ఏర్పడిన పలితాలకు దారితీసినప్పుడు మంత్రి రాజీనామాచేశారు. సేనానులను బరతరఫ్ చేశారు. అయితే ఆ దారుణానికి పధానంగా బాధ్యులైన పరిపాలనాధికారులు మాత్రం ఇంకా పైకి వచ్చారు

దేశంలోని పేదవి వర్గం సమిష్టమైన రాజకీయ రంగంలో న్యాయం నీతి విజ్ఞాయితీ అనే అత్యంత ఆవశ్యకమైన విలువలను పునర్నిర్మించడం అవసరమని సమాఖ్య భావిస్తున్నది

పస్తుత పరిస్థితిని ఆలాగే కొనసాగనిస్తే పక్షంలో దారుణ పర్యవసానాలకు దారితీయగలదని సమాఖ్య పభుత్వాన్ని హెచ్చరించింది. అయితే ఈ సంస్కరణ కార్యభారాన్ని పరిపాలనాధికారులకే వదలివేయకుండా నిజజ్ఞాయుతమైన రీతిలో జాతి పాల్గొనాలని సమాఖ్య సూచించినది

అనావృష్టి ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమం

(1వ పేజీ తరువాయి)

సంవత్సరంలో వ్యయం చేసిన మొత్తం 6కోట్ల 76లక్షల రూపాయలు 1971-72 సంవత్సరంలో 24 కోటి 4 లక్షల రూపాయలు, 1972-73 సంవత్సరంలో 38 కోట్ల 61లక్షల రూపాయలు ఖర్చుచేశారు.

అనావృష్టికి గురిఅయ్యే ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమాన్ని కేంద్ర పభుత్వం చేపట్టినది ఆ కార్యక్రమం నిరవధికంగా రూపొందినది. ప్రస్తుత మంగా 1970-71 సంవత్సరంలో గ్రామీణ ప్రాంతాలలో నిర్మాణ కార్యక్రమాల పరకంగా ప్రారంభమైనది. తొలుత 54 జిల్లాలలో ఆ పథకాలను చేపట్టారు నిర్మాణ కార్యక్రమాల అమలుద్వారా ఉపాధి సౌకర్యాలను కల్పించడం పధాన లక్ష్యంగా ఉండినది.

అయితే గ్రామీణ ప్రాంతాలలో కేవలం నిర్మాణ కార్యక్రమాలద్వారా అనావృష్టి పరిస్థితులు నివారించి, అభివృద్ధి సాధన సాధ్యంకాని విషయమని గ్రహించిన ఫలితంగా ఆ కార్యక్రమాన్ని అభివృద్ధి సాధన పధాన లక్ష్యంగల కార్యక్రమంగా మార్చడం అవసరమని నిర్ణయించారు. అందువల్ల, తరచుగా అనావృష్టికి గురిఅయ్యే పాంతాల అభివృద్ధి కార్యక్రమం అని నామకరణం చేశారు

ఆ కార్యక్రమాన్ని తొలుత పంతవర్ష పణాళికలో భాగంగా పరిగణించలేదుకాని కొంతకాలం తర్వాత, కేంద్ర పభుత్వ ఆధ్వర్యంలో అమలుజరిగిన పణాళికా పథకాలలో అంతర్భాగంగా పరిగణించారు

కమిటీ సూచనలు

ఆ కార్యక్రమానికి చేపట్టిన నిధులను నిర్దిష్ట కార్యక్రమాలకు అనగా మైనర్ ఇరిగేషన్ పథకాలు, రోడ్ల నిర్మాణం అడవుల పెంపకం మంచినీటి సరఫరా పథకాలకు మాత్రమే వినియోగించాలనే నిర్బంధం ఉండరాదని గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి ఉపాధి కల్పన విషయాలు కేంద్ర సమన్వయసంఘం గత జనవరిలో సూచించినది

పశువులు గొర్రెల పోషణం అభివృద్ధి పాడిపరిశ్రమవంటి కార్యక్రమాలు పాధాన్యతనిచ్చి వినియోగించాలని సమన్వయ సంఘం సూచించినది

ఈ విషయాలపై శద్ధవహించాలని రాష్ట్ర పభుత్వాలను కోరవలసినది ఇది పై పేపేటాయించిన నిధులలో పొడపు తియడంద్వారాగానీ, రెండ రోడ్ల నిర్మాణం వంటి అ తగా ముఖ్యంకాని కార్యక్రమాలకు పత్యామ్నాయంగా నిధుల మళ్ళింపుద్వారాగాని పనిపూర్తి కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు

ఆ సర్దుబాటు సారం పకుపోవడం, పాంతీయీకరణ పెద్దలు సాధనవంటి పథకాలను ఆ కార్యక్రమం కింద చేపట్టడానికి ఇటీవల మంజూరు చేశారు

మద్రాస్‌లో పార్క్ గోడకూలి ఒకరిమృతి: ముగ్గురికి గాయాలు

మద్రాస్ జూలై 1 (యు ఎన్ ఐ)

మద్రాస్ నగరంలోని ఒక పార్కు కాంపౌండు గోడ నేడు ఉదయం కూలి పడటం వల్ల ఏడు సంవత్సరాల బాలుడు మరణించగా మరో ముగ్గురు తీవ్రగాయాలపాలైనారు గాయపడిన ముగ్గురిని జనరల్ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం చేర్చారు.

బాక్స్ వేగన్ల వాడకంలో రైల్వేలు ఎదుర్కొంటున్న కప్పర సమస్య

న్యూఢిల్లీ జూలై 1 (యు ఎన్ ఐ)

బాక్స్ వాగన్లు రైల్వేలకు సమస్యగా తయారయినవి.

ఈ రకం వాగన్లను ఇతర వాగన్లతో జోడించడంలో ఉత్పన్నమయిన సమస్యను త్వరితగతిన పరిష్కరించకపోతే ఐదవ ప్రణాళికలో నిర్మించ రావాల్సిన పెట్టుకున్న లక్ష్యాన్ని పూర్తి చేయడానికి అవరోధంగా పరిణమించవచ్చును.

వాగనును జోడించడంలో ఎదురయ్యే సమస్యలను చర్చించడానికి ఇటీవల రైల్వే బోర్డు ఒక గోష్ఠిని ఏర్పాటు చేసినది.

బాక్స్‌రకం వాగనను 1960లో పవేశపెట్టారు. నాలుగవ పణాళికాంతంలో రెండ్వారా సరుకుల రవాణా 20 కోట్లటన్నులు నది ఐదవ ప్రణాళికాంతానికి ఇది 40 కోట్లటన్నులకు చేరుకొనగలదు.

బాక్స్ వాగన్లపొడవు సాధారణ వాగన్లకన్నా 35% శాతం తక్కువ ఉంటు దని వాని ఎత్తు వెడల్పు సాధారణ వాగన్లకన్నా అధికం సాధారణ వాగనుకల 200 అడుగుల పొడవు రైలు బండిలో రెండు వేల టన్నుల సరుకు పట్టగలదు. బాక్స్‌వాగనుకం అదే నిడివిగల రైలు బండిలో 35 వందల టన్నుల సరుకు పట్టుతుంది ఈ విధంగా రైలు బండ్లలో సరుకుం రవాణాకనిని 75 శాతం పెంచడానికి రైల్వేబోర్డు సంకల్పించినది.

రైళ్లు ఎక్కువ బరువును లాగడానికి వాగన్ కప్లర్ తగినంత బలమైనవిగా ఉండాలి. ఈ నిమిత్తమే డీజిల్ రైలింజన్లను, ఎలక్ట్రిక్ రైలింజన్లను పవేశపెట్టారు. ఆటోమేటిక్ సెంటర్ బఫర్ కప్లర్లను కొత్త రకం కప్లర్లను వాడుతున్నారు. బాక్స్ వాగన్లకు ఈ రకంకప్లర్లనే అమర్చుతున్నారు.

బరువైనవిని సాధారణ వాగన్లతో కలిపి పంపడానికి వీలులేకుండా ఉన్నది. ఇప్పుడు బాక్స్ వాగన్ల సంఖ్య 45 వేలున్నది. ఇవి కాక సొంత వాగన్ల సంఖ్య 677500 ఈ రెండు రకాల వాగనను జోడించడానికి టాన్సిషన్ సెంటర్ బఫర్ కప్లర్స్‌ను రూపొందించారు వీటిని కొత్త వాగనని ఫిట్ అమర్చుతారు. ఈ కొత్తరకం కప్లరు కలిగి వాగను ఖరీదు 64 వందలు ఉంటుంది.

పాక్ యుద్ధఖైదీలను విడుదల చేయాలని మౌంట్‌బాటెన్ సూచన

లండన్ జూలై 1 (పి.టి ఐ)

భారతదేశంలోని పాకిస్తానీ యుద్ధఖైదీలను విడుదల చేయాలని లార్డ్ మౌంట్‌బాటెన్ తనను కలుసుకున్న భారత పార్లమెంటరీ పతినిధివరానికి గట్టిగా సూచించినట్టు తెలుసున్నది

పాక్ యుద్ధఖైదీలను ఉంచడంవల్ల భారతదేశం పతిష్ఠదెబ్బతింటున్నదని ఆయన వాదించారు

నలుగురు సభ్య

అమెరికా, రష్యాలమైత్రి ప్రమాదకరమని గడాఫీ హెచ్చరిక

కైరో, జూలై 1 (ఎ పి)

అమెరికా రష్యాలు ఏకంకావడంవల్ల ఉత్పన్నమయ్యే ప్రమాదంగురించి అరబ్ దేశాలకు లిబియా ప్రభుత్వాధినేత గడాఫీ హెచ్చరిక చేశారు

"తమ ప్రయోజనాలకోసం ప్రపంచాన్ని మందలాలుగా విభజించాలని వారు అంగీకారానికి వచ్చారు" అని నిన్నరాత్రి విదేశీ పత్రికా ప్రతినిధులతో గోష్ఠిలో ఆయన అన్నారు.

"పర్షియన్ సింధుశాఖ మండలంలో ప్రాబల్యానికి ఆరిరు ఆగలాన్నాలు ఇప్పుడు పోటీపడుతున్నవి ఆ తరువాతవారి పోటీ ఎక్కడికి మారుతుందో దేవుడికే తెలియాలి" అని ఆయన అన్నారు

"ఆవిధంగా అమెరికాతో సమానంగా రష్యాకూడా సామ్రాజ్యవాదదేశంగా ఉయ్యాలైనది. మనదేశాలనుండ రష్యా ప్రాబల్యాన్ని తొలగించాలి" అని ఆయన అన్నారు.

సుల్తాన్‌షాహి బాలుర ఉన్నతపాఠశాల విద్యార్థి సంఘం

హైదరాబాద్, జూలై 1

సుల్తాన్‌షాహి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘానికి ప్రధాన కార్యదర్శిగా శ్రీ సి దయారామ్ ఉపాధ్యక్షుడుగా శ్రీ ఎమ్. ఎ. నూమన్ ఎన్నికయ్యారు

తారు సరఫరాకై చట్టబద్ధమైన సంస్థ ఏర్పాటుచేసే సూచన

న్యూఢిల్లీ జూలై 1 (పి టి ఐ)

భారీఎత్తున జరిగే రహదారుల నిర్మాణ కార్యక్రమాలకోసమై ఒక చట్టబద్ధమైన సంస్థను ఏర్పాటు చేయడానికి కేంద్రమంత్రివర్గం నిర్ణయం గైకొన్నట్టు తెలుస్తున్నది.

కేంద్ర పెట్రోలియం, రసాయనాల అధికార పరిధిలోనే ఈ సంస్థ పనిచేస్తుంది విదేశీ మారక ద్రవ్యాలు ఆదా చేసుకోవడానికి ఇది తోడ్పడుతుంది

నేపాల్‌లో కేంద్రీయ వాణిజ్యాలను ఏర్పాటు చేయాలని కూడా మంత్రివర్గం నిర్ణయం గైకొన్నట్టు తెలుస్తున్నది రవాణా నౌకాయానశాఖ మంత్రి శ్రీ రాజబహదూర్ నేపాల్‌లో రాయబారిగా ఉన్నప్పుడు ఈ ప్రతిపాదన చేసారు.

వివాహం

హైదరాబాద్ జూలై 1

శ్రీ చెలువరాజు కనిష్ఠ పుత్రిక కుమారి శ్రీమన్నాదేవి వివాహం శ్రీ కోటాని విద్యాసాగర్‌తో ఈనెల 24వ తేదీన నారాయణగూడలోని వి వి హాస్టలులో జరిగినది ఈ వివాహానికి వలవుడు పెద్దలు, బంధువులు విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు.

'అతా-మనవడు' ఫిలిమ్ యూనిట్‌కు సినీగోయర్స్ అసోసియేషన్ గత శుక్రవారంనాడు ఇచ్చిన విందులో శ్రీమతి రాజసులోచన, ప్రొడ్యూసర్ శ్రీ రామన్, మ్యూజిక్ డైరెక్టర్ శ్రీ రమేష్‌నాయుడు, దర్శకుడు శ్రీ దాసరి నారాయణరావు, శ్రీ గుమ్మడి, శ్రీ అబ్బరామలింగయ్య, శ్రీ సత్యనారాయణ అసోసియేట్ కార్యదర్శి శ్రీ బి కిషన్, మాస్టర్ రమేశ్, శ్రీ ఎస్వీ రంగారావు, శ్రీమతి అంజలీదేవి, శ్రీ రాజబాబు

కార్మికుల వేతనాలస్థాయితక్కువగాఉండడమే బెంగాల్‌లోసమ్మెల వెల్లువకుమూలకారణం

న్యూఢిల్లీ జూలై 1 (యు.ఎన్ ఐ)

ఇతర రాష్ట్రాలలో ఉన్నా పశ్చిమ బెంగాల్‌లోని పరిశ్రమలలో పనిచేసే కార్మికుల వేతనాలు తక్కువగా ఉండడమే 1960 దశాబ్దం పొడవునా ఆ రాష్ట్రంలో సమ్మెలు లాకౌట్లు విపరీతం కావడానికిగల ముఖ్య కారణం

"పశ్చిమబెంగాల్‌పారిశ్రామికరంగంలో సుస్థిత"అనే అంశంపై ఆర్థిక శాస్త్రవిజ్ఞాన పరిశోధనా సంస్థపరిచిందిన శ్రీమతి మనాషి రాయ్ జరిపిన పరిశీలనలో పైవిషయం స్పష్టపడినది పారిశ్రామికంగా దేశం మొత్తంమీద బెంగాల్‌కుగల ప్రముఖ స్థానానికి తగినట్టుగా అక్కడి కార్మికుల వేతనాలు లేవు అని ఆమె వాదిస్తున్నారు.

మహారాష్ట్ర, పంజాబ్, గుజరాత్ రాష్ట్రాలలో పరిశ్రమల కార్మికుల సగటు వేతనాలకన్నా అఖిలభారత స్థాయిలో సగటు వేతనాలు తక్కువగా బెంగాల్‌లో కార్మికుల సగటువేతనం వాటికన్నా కూడా తక్కువగాఉన్నాయి.

దేశమొత్తంమీద అన్ని పరిశ్రమలకు కలిపి కార్మికునిసంవత్సర సగటుఆదాయం 2805 రూపాయలుకాగా బెంగాల్‌లో అది 2175 రూపాయలు మాత్రమే

కాగిత పరిశ్రమమినహా, ఆనుమ పత్తి, జనుము, తోళ్లు, దర్మాలు, బాటి తో తయారుచేసే వస్తువుల భారీ పరిశ్రమ లన్నిటిలో బెంగాల్‌లోని కార్మికుని సగటు సంవత్సర ఆదాయం ఆ యా పరిశ్రమల అఖిలభారత స్థాయి సగటు ఆదాయంకన్నా చాలా తక్కువ

ఈ పరిస్థితులవలనే, వేతనాలు పెంచుకోవాలనే యత్నాలు సఫలంకాక కార్మికులలో నిరాశా నిస్పృహలు ప్రబలి సమ్మెల వెల్లువకు లాకౌట్ పరంపరకు దారితీస్తున్నది. దానివల్ల పారిశ్రామికరంగంలో స్తబ్దత ఆవరించింది

1966 నుండి 70 వరకు సమ్మెలు అత్యధిక సంఖ్యలో జరిగిన రాష్ట్రంగా బెంగాల్‌కు పేరు వచ్చింది

సమ్మెల సంఖ్య 1966లో 197 కాగా. 1970 నాటికి 272కు పెరిగింది అదే కాలంలో నష్టమైన పనిరోజుల సంఖ్య 15 లక్షల 90 వేల నుండి 72లక్షల 59 వేలకు పెరిగినది

లాకౌట్ల సంఖ్య 87 నుండి 138కు పెరిగింది. లాకౌట్లవల్ల నష్టమైన పనిరోజుల సంఖ్య 28 లక్షల నుండి 38 లక్షలకు పెరిగింది

యాజమాన్యానికి, కార్మికుల సంఘాలకు మధ్య వివాదాల తీవ్రత ఈ వివరాలవల్ల స్పష్టపడుతుంది. గుజరాత్‌లో అదేకాలంలో 1960 లో ఒక్క లాకౌట్ అయినా జరగలేదు 1970 లో మూడు లాకౌట్లు మాత్రమే జరిగాయి

1964-70 సంవత్సరాల మధ్యకాలంలో దేశం మొత్తంమీద పారిశ్రామికోత్పత్తి సూచి 28 3 శాతం పెరిగినది బెంగాల్‌లో ఆ పెరుగుదల 11 5 శాతమేనన్నది గమనార్హం

ఎల్క్ట్రానిక్స్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 1

కోకాయిగూడాలో 70 ఎకరాలలో నిర్మించే ఎల్క్ట్రానిక్స్ ఫ్యాక్టరీకి కేంద్ర హోంశాఖ సహాయమంత్రి శ్రీ కె సి పంత్ నిన్న శంకుస్థాపన చేసారు

ప్రభుత్వం ఈ ఫ్యాక్టరీ కోసం 9 లక్షలు సమకూర్చింది. దీనిని ఇసిఐఎల్ సమీపాన నిర్మిస్తున్నారు.

రాష్ట్రంలో ఎల్క్ట్రానిక్స్ పరిశ్రమ అభివృద్ధికి ఈ ఫ్యాక్టరీ బాగా తోడ్పడుతుందని భావిస్తున్నారు

దీనివల్ల అనుబంధ పరిశ్రమల ఏర్పాటుకు దోహదం కలుగుతుంది.

ఉపాధి కల్పనకు ముఖ్యంగా ఉన్నత శిక్షణ పొందిన పొందిన వారికి ఉపాధి కల్పించడానికి అనుబంధ పరిశ్రమలు బాగా దోహదం చేస్తాయని శ్రీ పంత్ ఈ సందర్భంలో మాట్లాడుతూ అన్నారు.

నైరుతి ఆఫ్రికాపై దక్షిణాఫ్రికాతో చర్చలకు స్వస్తి

ప్రధానకార్యదర్శి వాల్డేమ్‌కు సమితి సంఘం అభ్యర్థన

ఐక్యరాజ్యసమితి, జూలై 1 (ఎ. పి)

నైరుతి ఆఫ్రికాకు స్వయం నిర్ణయాధికారం, స్వాతంత్ర్య సమస్యపై దక్షిణాఫ్రికా ప్రభుత్వంతో సంప్రతింపులు విరమించాలని వలస ప్రాంతాల విమోచన విషయాల సమితి సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్ట్ వాల్డేమ్‌నుకోరింది

సంప్రతింపులు జరపడం నైరుతి ఆఫ్రికా ప్రజల ప్రయోజనాలకు భంగకరం కాబట్టి సంప్రతింపులకు స్వస్తి చెప్పాలని నైరుతి ఆఫ్రికా విషయాల సమితి ప్రత్యేక సంఘం ఆఫ్రికాదేశాల ప్రభుత్వాధినేతలు ఇటీవల గైకొన్న నిర్ణయాన్ని వలస ప్రాంతాల విమోచన విషయాల సంఘం తిరస్కరించినది

భద్రతా మండలి 1972 ఫిబ్రవరిలో ఆమోదించిన తీర్మానానుసారం డాక్టర్ వాల్డేమ్ దక్షిణాఫ్రికా విదేశాంగమంత్రితో ఆప్పుడప్పుడు సంప్రతింపులు జరుపుతున్నారు

ధరల పెరుగుదలకు నోట్ల ముమ్మరమే ప్రధాన కారణం

నాగిరెడ్డి విమర్శ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

అనంతపురం జూలై 1

లోటుబడ్జెట్ విధానాన్ని అవలంబిస్తూ, ఈ బడ్జెట్‌లో లోటును భర్తీ చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం జారీచేస్తున్న నోట్ల ముమ్మర వలనే ధరలు పెరిగిపోతున్నాయనీ, ఈ విధానమూ ఈ విధానాన్ని అవలంబించే ప్రభుత్వమూ పోనంతవరకు ధరల పెరుగుదలను అరికట్టలేదని విప్లవ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డి అన్నారు

ధరల పెరుగుదలకు ప్రధాన కారణం అనావృష్టిగా ఉత్తత్తిగుదలకానికాదని అయన అన్నారు పెట్టుబడిదారీ సమాజంలో అధిక లాభాపేక్షగల పెట్టుబడిదార్లు ధరలుకూడా సమానంగా పెంచుతూఉంటారు కాగా మనదేశంలో నేడు ఉన్నపరిస్థితి అది కూడా ప్రధానకారణంకాదనీ నోట్ల ముమ్మరమే ఈ దుస్థితికి ప్రధాన కారణమనీ శ్రీ నాగిరెడ్డి ఒక పత్రికలో అన్నారు.

1971-72 సంవత్సరములో లోటు బడ్జెటును పూడ్చుకొనడంకొస 717కోట్లరూపాయల నోటును అచ్చువేసుకున్నారనీ తర్వాత 1972-73సంవత్సరములో మరింత ముందుకు పోయి వేయికోట్ల రూపాయల నోట్లను అచ్చువేసారని శ్రీ నాగిరెడ్డి అన్నారు దీనికి తోడుగా విదేశీ అప్పుకోసం ఎగుమతి అప్పులలో దేశాన్ని దివాళా తీసే స్థితికి తీసుకొని వస్తున్నారని ఆయన అన్నారు ఈనోట్ల ముమ్మరంవల్లనే ధరలు ఆకాశానికి అంటుతున్నాయని ఈ దుస్థితి నుండి అధికారములో నున్న కాంగ్రెస్‌పార్టీ తప్పించుకోవడానికి సాధ్యపడనన్నారు: దేశద్రోహకరమైన ఈ విధానాలను అనుసరిస్తున్న ప్రభుత్వంనుండి మంచిని ఆశించడం విజ్ఞత కాదని ఈ ప్రభుత్వం అధికారములో వున్నంతవరకు అరిష్టము తప్పదని ఆయన అన్నారు

ముల్కీ-సమస్యకు, ప్రజాప్రభుత్వం ఏర్పాటుకు ముడిపెట్టవద్దని సి.పి.ఐ. విజ్ఞప్తి

హైదరాబాద్, జూలై 1 (పి.టి ఐ)

ముల్కీ సమస్య పరిష్కారానికి, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వ పునరుద్ధరణకు ముడిపెట్టవద్దని భారత కమ్యూనిస్టుపార్టీ ఆంధ్రప్రదేశ్‌శాఖ నాయకులు కోరారు

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి ఢిల్లీలో ఒక విజ్ఞాపన పత్రం సమర్పిస్తూ డాక్టర్ రాజ్‌బహదూర్‌గౌడ్, శ్రీ వై. వి. కృష్ణారావు (ఎం. ఎల్ సి). ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలకు చెందిన సమైక్యవాదులు చేస్తున్న వాదాలను విమర్శించారు వరతులులేని సమైక్య రాష్ట్రం కావాలని ప్రాంతీయ సంఘాన్ని తక్షణం రద్దు చేయాలని ఆంధ్ర సమైక్యవాదులు కోరడం, ప్రధాని పంచసూత్ర పథకాన్ని అమలు చేయాలని తెలంగాణా సమైక్యవాదులు కోరడం-రెండూ సమంజసం కాదని వారన్నారు షరతులు లేని సమైక్య రాష్ట్రమంటే తమకు లేవని అన్యాయం జరిగినదని తెలంగాణా ప్రజలు బాధపడతారు అలాగే ప్రధాని పంచసూత్ర పథకం అమలు చేసే ఆంధ్ర ప్రాంతం వారిలో తిరిగి అసంతృప్తి రేకెత్తుతుందని వారు వివరించారు

సబార్డినేట్ ఉద్యోగాలకు రిక్రూట్‌మెంట్ వికేంద్రీకరణ ఉద్యోగుల ఇబ్బందులు విద్యార్థుల పరిశీలనకు హైకోర్టు న్యాయమూర్తితో "అపలేట్ అథారిటీ" ఏర్పాటు నగరంలోని సచివాలయం శాఖాధిపతుల కార్యాలయాలలో 2-1 నిష్పత్తిలో ఉద్యోగాల భర్తీ హైదరాబాద్‌లో సెంట్రల్ యూనివర్సిటీ, వరంగల్‌లో కాకతీయ విశ్వవిద్యాలయం ఏర్పాటు ప్రాంతీయ సంఘం పరిధినుండి ఉద్యోగ వ్యవహారాలు విద్యాశాఖ రెండంశాలను తొలగింది. ప్రాంతీయ సంఘం క్రమేణా కాలగర్భంలో కలసిపోయేటట్టుచేసి, దానిస్థానే వెనుకబడిన ప్రాంతాలకు అభివృద్ధిబోర్డులు ఏర్పాటు చేయడం ఇవి రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు చేసిన ఇతర సూచనలలో ప్రధానమైనవి

ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలను తక్షణం అభివృద్ధి చేయకపోతే స్వార్థపరశక్తులు యీ సమస్యను మళ్ళీరెచ్చగొట్టే ప్రమాదమున్నదని వారు హెచ్చరించారు.

ఆగస్టు 15 నుండి ఇండోచైనాలో దాడులకు స్వస్తి

నిక్సన్ రాజీ ప్రతిపాదనకు సెనెట్ అంగీకారం

వాషింగ్టన్, జూలై 1 (ఎ. పి)

అమెరికా పార్లమెంటు ఉభయసభలు ఎక్కువ గడువు ఇవ్వడానికి ఆమోదిస్తే తప్ప ఇండోచైనాలో అమెరికా యుద్ధ కార్యకలాపాలన్నిటిని ఆగస్టు 15వ తేదీ నుండి స్వస్తిచెప్పడానికి ప్రెసిడెంట్ నిక్సన్‌చేసిన రాజీ ప్రతిపాదనను సెనెట్ సభ గతరాత్రి అంగీకరించినది

ఇండోచైనాలో యుద్ధ కార్యకలాపాలు ఆగస్టు 15వ తేదీనుండ నిధులను బంద్‌చేస్తూ సెనేట్ ఆమోదించినది. నిక్సన్ రాజీ ప్రతిపాదనను ప్రతినిధులసభ ఇదివరకే అంగీకరించినది

బాంబుదాడులకు తక్షణం స్వస్తి చెప్పాలని ఉభయసభలు కోరడంతో నిక్సన్ గత బుధవారంనాడు వీటో చేసిన 840 కోట్ల డాలర్ల అనుబంధ బిల్లు రూపంలో ఆగస్టు 15 గడువు ప్రతిపాదనను సెనేట్ అంగీకరించినది

నేటి నుండి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది సమ్మె

హైదరాబాద్ జూలై 1 (పి.టి.ఐ)

హైదరాబాద్ సర్కిల్‌లో నలుగురు సిబ్బంది సంఘ నాయకుల సస్పెన్షన్ వట్టి నిరసనగా జూలై 2వ తేదీనుండి స్టేట్ బ్యాంక్‌ఆఫ్ ఇండియా సిబ్బంది రాష్ట్ర వ్యాపంగా సమ్మె చేస్తుందని సిబ్బంది సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ పి. అక్కిన్నాయ్డు నేడొక ప్రకటనలో తెలియజేసారు.

శాంతిసాధనకు ఇరాన్‌తో కలసి కృషి

ప్రభుత్వ వైఖరిపై విదేశాంగశాఖ ప్రతినిధి వివరణ

న్యూఢిల్లీ, జూలై 1 పి టి ఐ)

ఉపఖండంలోనూ ఆ ప్రాంతంలోనూ శాంతి సహకారం సాధనకుగాను ఇరాన్ ఆ విధంగా కాంక్షించే ఇతరదేశాల సన్నిహిత సహకారంతో కృషిచేయాలని ఇండియా ఆకాంక్షిస్తున్నదని విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.

టైమ్స్ ఆఫ్ ఇండియా'కుఇంటర్వ్యూలో ఇరాన్‌రాజు హట్లాడిన అంశాలపై వ్యాఖ్యానిస్తు ఆ ప్రతినిధి పైవిధంగా చెప్పారు.

సింధ్ హైదరాబాద్‌లో లియాఖత్ కళాశాల మూసివేత

కరాచీ జూలై 1 (ఎ. పి)

స్థానిక సింధీ విద్యార్థులకు, రాష్ట్రం వెలుపలినుండి వచ్చిన ఉర్దూ మాట్లాడే విద్యార్థులకుమధ్య మర్షణ సందర్భంలో జరిపిన బాంబు విసిరిన సంఘటనను పురస్కరించుకొని సింధ్ హైదరాబాద్‌లోని లియాఖత్ కళాశాలను అధికారులుమూసివేసారు.

నిన్న జరిగిన ఈ మర్షణలో పెక్కుమంది గాయపడ్డట్టు పోలీసులు చెప్పారు. సింధ్ రాష్ట్రానికి స్వాతంత్ర్యం కావాలని, సింధీ విద్యార్థులు వద్దని ఉర్దూ మాట్లాడే విద్యార్థులు కలహించుకున్నారు.

బాలామంది ఉద్యోగస్తులు సా॥ 6 గం॥ నుండి రాత్రి 10 గం॥ల వరకు పనిచేయుచూ ప్రభుత్వముచే గుర్తించబడిన మా పాఠశాల యందు 6 వ తరగతి నుండి 10 వ తరగతి (S.S.C) వరకు సులభముగా చదివి ప్రమోషన్లు పొందుతున్నారు. మరి మీరుకూడా ఆ అవకాశమును ఎందుకు పొందకూడదు? 6 వ తరగతిలో డైరెక్టు ఎడ్మిషన్లు కూడా గలవు.

వివరములకు: హెడ్‌మాస్టర్

న్యూ ఈవినింగ్ హైస్కూల్

(Estd. 1958)

3-5-906, హిమాయత్‌నగర్, హైదరాబాద్-29 ఫోన్: 36603

శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కాలేజి, భోనగిర్

(ఉస్మానియా గ్రాడ్యుయేట్లఅసోసియేషన్‌చే స్థాపించబడినది)

ప్రకటన

దిగువ తెల్పిన ఉద్యోగాలకు యోగ్యులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు సెక్షన్ ఆఫీసర్ కమ్ కరస్పాండెంట్, శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కాలేజి, భోనగిర్ కేరాఫ్ ఉస్మానియా గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్, ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, హైదరాబాదు వారికి 17-7-1973వ తేదీలోగా దరఖాస్తు కోరబడుచున్నవి.

1. ప్రిన్సిపాల్:- యోగ్యతలు:- డిగ్రీ కాలేజీలలో 5సంవత్సరములు బోధనానుభవంతో కనీసం రెండవ శ్రేణిలో ఎం.ఏ

2 కామర్స్, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్ తెలుగు ఇంగ్లీషు, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, హిందీ ఉర్దూ మరియు మాథమాటిక్స్‌లలో లెక్చరర్లు.

యోగ్యతలు:- రెండవ శ్రేణిలో మాస్టర్ డిగ్రీ కల్గి వుండాలి మరియు సంబంధించిన సబ్జెక్టులలో 50% మార్కులను పొందివుండాలి

ప్రయివేటు కాలేజీలకు ప్రభుత్వ నిబంధనల ననుసరించి జీతపు స్కేలు మరియు అలవెన్సులు ఇవ్వబడును.

నం- / శంకర్‌జీ

చైర్మన్

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రకటన

1973 జూన్ 29వ తేదీన బ్యాంక్ అవరణలలోకొంతమంది ఉద్యోగులు, అమర్యాదగాను, అవిధేయతగాను ప్రవర్తించారని వచ్చిన రిపోర్టు ఆధారంగా సస్పెండు చేయడాన్ని పురస్కరించుకొని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్‌కు చెందిన ఉద్యోగులు హైదరాబాద్ లోకల్ హెడ్డాఫీసులోను మరియు హైదరాబాద్ మెయిన్ బ్రాంచీలోను సమ్మె చేస్తున్నారు. బ్యాంకుకు చెందిన మరికొన్ని కార్యాలయాలకు కూడా ఈ సమ్మె వ్యాపించవచ్చు.

ఈ పరిస్థితిలో మా అశేషమైన ఖాతాదార్లకు యథాప్రకారం సేవచేయుటకు అన్ని విధములైన ఏర్పాట్లు చేశాము, అయినప్పటికి ఏదైన అసౌకర్యం కలిగే యెడల మన్నించి సర్దుకోవలసిందిగాకోరుచున్నాము.

PHILIPS

ఫిలిప్స్

రేడియోలు, రికార్డు ప్లేయర్లు
స్టీరియో ఎలక్ట్రోఫోన్సు
ట్రాన్సిస్టర్లు, కారు రేడియోలు
మొదలగువానికై
మా డీలర్లను సందర్శించండి:

మెలోడి

తాజ్‌మహల్ హోటల్ ఎదుట, అబిడ్‌రోడ్, హైదరాబాద్
ఫోన్: 37618

వివాహాలు మరియు ఇతర శుభ కార్యములలో
ఫొటో గ్రాఫ్‌లకు
నలుపు మరియు తెలుపు మరియు రంగులలో
మూవీ ఫిల్మ్‌లకు
సంప్రదించండి:

గుడ్డి స్టూడియో

సౌండ్ అండ్ మ్యూజిక్

ఎయిర్‌కూల్డు టెక్నికలర్ ఫొటో స్టూడియో

లేడీ హైదరిక్లబ్ ఎదుట, బషీర్‌బాగ్, హైదరాబాద్ ఫోన్: 33305

పాస్‌పోర్టు ఫొటోలు 3 గంటలలో డెలివరీ చేయబడును

మీ విలువైన డాక్యుమెంట్ల ఫోటో స్టేట్ కాపీలు నూ ప్రత్యేకత

మంచి సేవ చేయుట మా అభిమతం

ఉదాత్తం

ఒక ప్లాస్టిక్ మగ్-
మీరు కొనే ప్రతి 4 ఎవరెడి 1035
ట్రాన్సిస్టర్ బ్యాటరీలలో
యీ అవకాశం సరకు ఉన్నంత వరకే!

నీలి పైభాగం గల
ఎవరెడి
1035
ట్రాన్సిస్టర్ బ్యాటరీ

UC 7621

దిగువ ఎవరెడి డీలర్లనుండి లభ్యమగును: బెంగుళూర్, మైసూర్, వెజాగ్, రాజమండ్రి, హైదరాబాద్, సికింద్రాబాద్, నెల్లూరు గుంటూరు, కర్నూల్, విజయవాడ, మంగళూర్, హుబ్లీ, బెల్గామ్, మరియు హాస్సాన్.

బినాకా ఫ్లోరైడ్*
టూత్‌పేస్ట్ పళ్ళ నొప్పుల్ని
నివారించి పిప్పిపళ్ళు
కాకుండా చేస్తుంది.

అందుకే మీరు బినాకా ఫ్లోరైడ్‌నే వాడాలి

దంత వైద్యులూ, పరిశోధన చేసే వైజ్ఞానికులూ అంగీకరించారు

*"పిప్పిపళ్ళ నుంచి కాపాడటానికి ఫ్లోరైడ్ అనే ముఖ్య పదార్థం ఉందని యిప్పుడు మనకు తెలుసు. దంత చికిత్సా రంగంలో పరిశోధన, విజ్ఞానం సాధించిన ఘన విజయాల్లో యిది ఒకటి" - ది జర్నల్ ఆఫ్ మెడికల్ న్యూస్ (ది మెడిసిన్ & సర్జన్ VIII 252-57 ఫిబ్రవరి, 1967)".

బినాకా ఫ్లోరైడ్‌తో
పళ్ళు తోముండి-
మీ పళ్ళు బాగా
గట్టిపడతాయి.

బినాకా టూత్‌బ్రష్‌కి గుండ్రటి కొసలు ఉంటాయి
ఇతరుల్లాగు వీమాత్రం గాయపరచవు.

CIBA

UCKA-CF-1376

"నాగొంతుకకొంతపరిమితమైన బాధపడ్డాను కాని స్ట్రెప్సిల్స్ తీసుకోవటంతో నాకు సత్వరమైన ఉపశాంతి లభించింది"

శ్రీ దుదికర్ మైన గుణకరమైన సువాసనలు
లెమన్ ఆరెంజ్
రెగ్యులర్

నాదగ్గు మరియు గొంతు నొప్పి స్పెషలిస్టు

డాక్టర్ వల్ల వాడి చూడబడిన
స్ట్రెప్సిల్స్ లో
మీకు సత్వరమైన నిశ్చయమైన ఉపశాంతిని కలిగించటానికి 2 ప్రత్యేకమైన యాంటిసెప్టిక్‌లు ఉన్నాయి.

EMBS-50-152 TEL

భారత తంతి తపాలా శాఖ

పోస్టుమాస్టర్ జనరల్ కార్యాలయము, ఆంధ్రా సర్కిల్

ఆంధ్ర ప్రాంతంలోని తంతి తపాలా డిస్పెన్సరీలలో దిగువతెల్పిన ఉద్యోగాలకు తక్షణాసులు కోరబడుతున్నవి.

I ఖాళీల సంఖ్య:

వరుస నెం	కేటగిరి	రిజర్వుడు జానిపి	ఎస్‌సి	ఎస్‌టి
1.	లేబరేటరీ టెక్నీషియన్	2	2	1
2	మెడికల్ స్టోర్స్ కీపర్	—	2	1
3	నర్స్	—	1	—
4.	కర్సింగ్ అర్డర్లీ	1	—	—

II వేతనం

ఉద్యోగము నం 1లు: రు 150-5-160-ఇఇ-8-280-10-300
2లు: రు 180-5-180-8-200-ఇఇ-8-256- ఇఇ-8-290-10-300
3లు: రు 120-5-130-ఇఇ-6-158
4లు: రు 80-1-85-2-95-ఇఇ-8-110

III విద్యా మరియు ఇతర యోగ్యతలు:

ఉద్యోగం నం 1-
ముఖ్యమైనవి:- లేబరేటరీ పనిలో కనీసం 2 సంవత్సరాల అనుభవంతో లేబరేటరీ టెక్నీషియన్ కోర్సులో సర్టిఫికేట్‌తో మెట్రిక్యులేషన్
